గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర సంవత్సరానికి	,, 14-00
3 నెలలకు	,, 7-00
ఒకప్రతి	7 నయాపైసలు
ఆదివారం సంచిక	10 ,,

మూడు నెలకు తక్కువ చందా తీసుకోబడదు.

స్థాపితము 1926 రిజిష్టర్ నెం. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 179 * హైదరాబాదు 7—7—1963 ఆదివారము * 6 పేజీలు 10 నయాపైసలు

101812

మాస్కో రేడియోనుండి పెకింగ్‌రిలే లిలిపివేత

మాస్కో, జులై 6:- రష్యా-చీనాల నిమిత్తం పెకింగ్ రేడియోనుండి ప్రసారం చేయబడి మాస్కో రేడియోనుండి రిలేచేయబడే "పెకింగ్ స్పీకింగ్" అను 30 నిమిషాల కార్యక్రమాన్ని నేడుమాస్కో రేడియో రిలే చేయలేదు. ఆ సమయములో మాస్కో రేడియో నుండి ఒకప్రసంగం బాలే సంగీతం ప్రసారంచేయబడ్డాయి.

రష్యన్ గూఢచారదంపతులకు బేల్ నిరాకరణ

న్యూయార్కు, జులై 6:- రష్యాతరపున గూఢచారి కార్యకలాపాలు జరిపినట్లుగా రోపించబడిన సోవియట్ దంపతులకు బేల్ మంజూరు చేయడానికి ఫెడరల్ జడ్జీ నిరాకరించారు.

పార్టీ ప్రణాళికల్లో సమాజ వికాస సహకార విషయాల చేర్పు

--- యూనివర్సిటీల పరిశీలన

న్యూఢిల్లీ, జులై 6

ముస్సోరీలోనిసమాజవికాసజాతీయ సంస్థ నియమించిన పరిశీలనబృందము చేసిన సిఫారసులను దేశములోని వేర్వేరు విశ్వవిద్యాలయాలు పరిశీలిస్తున్నాయి. విద్యార్థులకు సమకూర్చబడే విద్యలో సమాజ వికాసం. పంచాయతీరాజ్, సహకారంవంటి పాఠ్యాంశాలను చేర్చాలని ఈ పరిశీలనా బృందం సిఫారసు చేసింది.

సమాజ వికాసం ఆదర్శాలనుసిద్ధాంతాలను, ఆ కార్యక్రమాన్ని, అపద్ధతులను పంచాయతీరాజ్, సహకారంతో దానికున్న సంబంధాన్నీ, ఆ కార్యక్రమం సాధించిన విషయాలనూ, అందులో యెదురయ్యే సమస్యలనూ, వీటిని విశ్వవిద్యాలయ పాఠ్య ప్రణాళికలో చేర్చాలని ఈ పరిశీలన బృందం సూచించింది. వేర్వేరు విశ్వవిద్యాలయాలలో ప్రణాళికలు,సమాజ వికాస కార్యక్రమం యొక్క ఆవశ్యకతను ఎక్కువగా గుర్తించటం జరుగుతున్నప్పటికీ, ప్రణాళికా బద్ధమయిన మార్పులను తీసుకురావటంలో యెదురయ్యే సమస్యలను పరిష్కరించటానికి కృషిజరగటం లేదన్న భావాన్ని ఈ బృందం వెలిబుచ్చింది.

సాంకేతిక విషయాలను బోధించే విశ్వవిద్యాలయాలు సమాజ వికాసం విషయంలో ప్రత్యేక విస్తరణ కోర్సులను యేర్పాటు చేయటానికి వాటి [illegible] చేయాలని ఈ పరిశీలన బృందం [illegible] చింది.

సమాజ వికాసం, పంచాయతీరాజ్, సహకారంతోసహా ప్రణాళికాబద్ధమైన మార్పును గురించిన పాఠ్యాంశాన్ని మనుష్య వర్ణశాస్త్రం, ఆర్థిక శాస్త్రం, రాజకీయ విజ్ఞానశాస్త్రం మొదలైన అంశాలలో చేర్చాలన్న భావాన్ని కూడా ఈ బృందం వెలిబుచ్చింది.

ఈ కోర్సును ప్రథమంలో కొన్ని రెండు విశ్వవిద్యాలయాలలో పరిశీలనా పద్ధతిన ప్రవేశపెట్టి చేయాలని సూచించబడింది. సమాజ వికాస జాతీయ సంస్థ పరిశోధనల విషయంలో చేస్తున్న కృషిని కూడా యీ బృందం ప్రశంసించింది. పరిశోధన కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాలకే పరిమితం కానవసరం లేదని కూడా యీ బృందం భావించింది. పరిశోధనలను నిర్వహించే విద్యార్థులకు పాఠ్యాంశాలు, ఇంటర్నేషనల్ యెన్సిక్లోపీడియా విశ్వవిద్యాలయ [illegible] టులకు యేయే మొత్తములు [illegible] మంజూరు చేయాలని కూడా ఈ పరిశీలనబృందం సిఫారసు చేసింది.

సమాజ వికాస జాతీయసంస్థకు తగిన వనరులు వున్న [illegible] దేశంలో ప్రధాన కేంద్రంగా అభివృద్ధి చేయవచ్చు, సమాజ వికాసం లో [illegible] పరిశోధన డిగ్రీలను యివ్వవచ్చు ఈ బృందము సూచించింది.

పరిశోధనను ప్రమాణశీలనిష్ఠాంతవలసిన అవసరాన్ని విశదీకరిస్తూ ఈ బృందం [illegible] విశ్వవిద్యాలయాలు [illegible] ఆలోచించాలని తలిపింది. ప్రస్తుత పట్టాలను సమాజ వికాస శిక్షణ తరగతులను ఏర్పరచటంలో యెన్నికచేయ వలసిన విశ్వవిద్యాలయాల డిపార్టుమెంటులు సహకారంతో చేయాలని గూడా ఈ బృందం సూచించింది.

అక్రమ లాభాలు ఆర్జించిన 5 గురి కాల్చివేత

లెనిన్‌గ్రాడ్ కోర్టు తీర్పు ప్రకారం

మాస్కో, జులై 6

[illegible] లు, [illegible], రేజర్లు, రూటు [illegible] అక్రమంగా లాభాలార్జించిన [illegible] గురు వ్యక్తులను [illegible] లో కాల్చివేసినట్లు [illegible] ప్రదేశంలో [illegible] స్థానంలో [illegible] విచారించబడి మరణశిక్ష విధించబడినట్లు.

దుస్తుల తయారీలో శిక్షణ తరగతులు

మహిళల కొరకు యీనెల 10 నుంచి నగరంలో ప్రారంభం

హైద్రాబాద్, జులై 6

మహిళలకొరకు ప్రత్యేకంగా గుడ్డల కత్తిరింపులు, కుట్టువని, ఎంబ్రాయిడరీ, అల్లిక మొదలైన వాటిలో శిక్షణ తరగతులను యీ నెల 10 వ తేదీనుంచి నిర్వహించుటకు హైద్రాబాదు మహిళల పారిశ్రామిక సహకార సంస్థ నిశ్చయించింది. ఈ తరగతులలో తర్ఫీదుపొందగోరు మహిళలు తమ దరఖాస్తులను యీనెల 9వ తేదీలోగా మల్లేపల్లిలోని అన్వరుల్-ఉల్-ఉలేమా కాలేజీ సమీపంలోవున్న హైద్రాబాదు ఉమన్స్ ఇండస్ట్రియల్ కోఆపరేటివ్ సొసైటీలో అందచేయవలసి వున్నది. సమాజంలో స్త్రీలు ఆర్థికంగా స్వయంపోషక జీవితం గడుపుటకై సంస్థ మహిళలకొరకు యీ శిక్షణ తరగతులను యేర్పాటు చేస్తున్నది. వందలాది మహిళలు యీ తరగతులలో తర్ఫీదు పొందారు. తెలుగు మీడియంలో శిక్షణ తరగతులు 12 యేడ్లుగా నడుపబడుచున్నవి.

కాశ్మీర్‌లోయకు రైలు మార్గం

శ్రీనగరు, జులై 6

కాశ్మీరు లోయను రైలుమార్గముద్వారా దేశంలోని ఇతరప్రాంతాలకు కలిపే ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వము పరిశీలిస్తున్నట్టు విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవచ్చింది.

పఠన్ కోటనుండి జమ్మూ సమీపానగల కఠువా వరకు రైలు మార్గం నిర్మాణం ఈ వరకే కొనసాగుతున్నది.

సుల్తాన్ బజార్‌కు డా॥ సంజీవరెడ్డి పేరు

నగరంలో ముఖ్యవీధులకు కొత్తపేర్లు

హైద్రాబాదు, జులై 6

రాజధాని నగరంలోని ముఖ్య వీధులకు లోగడవున్న పేర్లస్థానే కొత్తపేర్లు ప్రాసిన పెద్ద పెద్ద పేర్ల కాగితాలు ఆయా ప్రాంతాలలోని కారొ రేషన్, సైన్‌బోర్డులపై నిన్న గోచరించాయి.

సుల్తాన్ బజారునుంచి కోఠి (రెసిడెన్సీ కి చేరుతుంది బాబ్‌ఖాన్ రోడ్డుకు డా॥ ఎన్. సంజీవరెడ్డి రోడ్డు అన్న కాగితము అక్కడి సైన్‌బోర్డుపై అంటించబడినది. "జాగీరురోడ్డు" సైన్‌బోర్డుపై భగత్‌సింగ్ రోడ్డు కాగితం కనపడింది. ఈ కాగితంలో హిందువులు అనగా ఇండియా ఈ రోడ్డును భగత్‌సింగ్ రోడ్డుగా ప్రకటిస్తున్నారన్న నోట్ వున్నది. మున్సిపల్ కార్పొరేషన్ కొన్నాళ్ళక్రితం నగరంలోని వీధులకు జాతీయనాయకులు యితర ప్రముఖుల పేర్లు పెట్టినవిషయం అందరికెరిగినదే.

భారీ విద్యుత్పరికరాల కర్మాగార పథకానికి నాంది వాక్యం

400 మంది సాంకేతిక నిపుణుల శిక్షణ సంస్థకు రేపే ప్రారంభోత్సవం

హైదరాబాద్, జులై 7

హైద్రాబాదు నుండి ఇంకెక్కడికో తరలించబడుతుందని అనుమానింపబడిన భారీ విద్యుత్పరికరాల కర్మాగార పథకము హైద్రాబాదులోనే స్థిరపడిన తర్వాత 1965 నాటికి కర్మాగారం పనిచేయడానికి అనువుగా కొనుగోలుచేస్తున్న తొలి ప్రధాన చర్యగా కర్మాగారం నిర్వహణకు అవసరమైన సాంకేతిక నిపుణులు 400 మందికి శిక్షణనిచ్చే సాంకేతిక పాఠశాల కర్మాగార స్థలం రామచంద్రాపురంవద్ద రేపు సోమవారంనాడు ప్రారంభించబడుతున్నది.

సోమవారం ఉదయం 11 గంటలకు ఈ పాఠశాల ప్రారంభోత్సవం మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్ నిర్వహిస్తారు, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప అధ్యక్షత వహిస్తారు. కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం కూడా పాల్గొంటారు.

భారీవిద్యుత్ పరికరాల కర్మాగారపు సాంకేతిక శిక్షణ పాఠశాలలో మెషిన్ ఫిట్టర్లు, టర్నర్లు, ఎలక్ట్రీషియన్‌లు, షీట్ మెటల్ వర్కర్లు, మోల్డర్లు, డ్రాఫ్టుసుమన్‌లకుశిక్షణఇస్తారు.శిక్షణా కాలం 18 నుండి 24 నెలలుంటుంది. శిక్షణ పొందేవారి వసతి నిమిత్తం 19 నర లక్షల ఖర్చుతో రెండుహాస్టళ్ళు కూడా నిర్మించబడ్డాయి. 36 గురు శిక్షకులు పనిచేస్తారు. ఈ పాఠశాలకై 40 లక్షల విలువగల పరికరాలు యంత్రాలు గల వర్క్‌షాపు కూడా అనుబంధింపబడుతున్నది.

హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ సంస్థ తరపున హైద్రాబాద్‌లో ఏర్పడనున్న యూనిట్ నాల్గోది. భోపాల్‌లో యూనిట్ పనిప్రారంభించింది. తిరుచునాపల్లి యూనిట్‌కు చెందిన సాంకేతిక పాఠశాలకు జులై 4వ కేంద్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రారంభోత్సవం జరుపారు, ఈ సమావేశములో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కూడా పాల్గొన్న విషయం పాఠకులెరిగినదే హరిద్వార్ యూనిట్‌కు జులై 19వ ప్రారంభోత్సవము జరుగుతుంది. హైద్రాబాద్ యూనిట్ జెకోస్లోవేకియా సహాయంతో ఏర్పాటవుతున్నది.

రామచంద్రాపురం వద్ద 300 ఎకరాల స్థలంలో ఏర్పాటవుతున్న భారీ విద్యుత్పరికరాల కర్మాగారానికయి 27న్నర కోట్లు ఖర్చవుతుంది. ఈ ఫ్యాక్టరీనుండి ఏటా 14 కోట్ల విలువచేసే స్టీం టర్బయిన్‌లు, టర్బో ఆల్టర్నేటర్లు [11, 25, 55, 100 మెగావాట్ల శక్తి కలవి] ఉత్పత్తి అవుతాయని అంచనా వేయబడింది. ఈ ఫ్యాక్టరీ స్థాపనకు గాను 54 గురు ఇంజనీర్లకు ప్రస్తుతం భోపాల్ లోశిక్షణనిస్తున్నారు,త్వరలో వీరు ఉన్నత శిక్షణకయి జెకోస్లావేకియా వెళ్తారు. రెండోబ్యాచు ఇంజనీర్ల శిక్షణ ఈ నెలలో హైద్రాబాద్‌లో ప్రారంభింపబడుతుంది.

కర్మాగార నిర్మాణంలో అవసరమైన నిర్మాణానికై కర్మాగార స్థలంవద్దనే 900 ఇండ్లు నిర్మించబడ్డాయి. లింగంపల్లి నుండి కర్మాగార స్థలానికి 2మైళ్ల పైట్రోల్ పైప్ లైన్ కూడా ఏర్పాటైంది. రామచంద్రాపురం వద్ద భారీ విద్యుత్ పరికరాల కర్మాగారం సాంకేతిక పాఠశాల ప్రారంభోత్సవానికి వెళ్ళదలిచే ప్రముఖులకార్యార్థం ప్రత్యేక ఆర్. టి. సి. బస్సు మామూలు జిల్లా సర్వీసు రేట్లపై) జులై [illegible] ఉదయం 9 గంటలకు గౌలిగూడాలోని బస్ డిపో నుండి బయలుదేరి [illegible], నాంపల్లి, రాజేంద్రనగర్ మీదుగా రామచంద్రాపురం వెళ్ళి మళ్ళీ అక్కడ 12-30 కు బైలుదేరి హైద్రాబాద్ వస్తుంది.

సుప్రీంకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా శ్రీ దాస

న్యూఢిల్లీ, జులై 6

భారతసుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి శ్రీ బి.పి. సిన్హా జులై 29 నుండి ఆగస్టు 30 వరకు సెలవుపైవిదేశాలకు వెళ్ళనున్నందున ఆ సమయములో సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ ఎం.సి. దాస్ తాత్కాలికముగా ప్రధాన న్యాయమూర్తిగా ఉంటారు.

పోర్చుగల్‌తో ఇథోఫియా దౌత్య సంబంధాలతెగద్రెంపులు

అడ్డిస్ అబాబా, జులై 6

పోర్చుగల్‌తో ఇథోఫియా దౌత్య సంబంధాలను తెగద్రెంపులు చేసుకున్నట్టు ఇథోఫియా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రకటించింది.

అడ్డిస్ అబాబా పాన్ - ఆఫ్రికా శిఖరాగ్ర సమావేశంలో కైకొన్న నిర్ణయాన్ని అనుసరించి ఈ చర్య కైకొనబడినట్లు తెలుస్తున్నది.

పోలీసుల పిల్లల చదువులకు సహాయం

సంక్షేమ సంఘంచే రు. 10650లు మంజూరు

హైద్రాబాద్, జులై 6

ఆంధ్రప్రదేశ్ పోలీసు కుటుంబాల సంక్షేమసంఘం వారు పోలీసుల పిల్లలు 859 మంది చదువులనిమిత్తం రు. 10650 లు సహాయమివ్వడానికి నేడు మంజూరు చేశారు. నగరంలోని వివిధపోలీసులైన్‌లలోఅత్యుత్తమంగా పరిశుభ్రంగా ఉంచబడిన ఇండ్లకు సంక్షేమ సంఘాధ్యక్షులు బి. జి. పి. పసిమణి శ్రీమతి లక్ష్మీనరియార్ గృహపరికరాలుపాత్రలను బహుమతులుగా అందజేశారు.

ప్రథమ బహుమతులు అందుకొన్నవారు వీరు: నాయక్ సర్వుద్దీన్, నాయక్ పూరన్‌సింగ్, ఎస్.నాయక్, అబ్దుల్ జబ్బార్‌ఖాన్, (విరు పేట్ల బురుజుకుచెందినవారు), ఎస్.నాయక్, సాయన్న (జీగంపేట, హెడ్ కానిస్టేబిల్ ఆర్.కె. రాయ్ (సి.పి ఎల్), హెడ్ కానిస్టేబుల్ ఎం.ఎ వహాబ్, హెడ్ కానిస్టేబిల్ సహదేవుడు, ఎక్సునాయక్ హిస్టట్లి [మల్రాయణగుట్ట వారు.]

పోలీసు కుటుంబాల సంక్షేమసంఘం అధ్యక్షురాలుగా తిరిగి శ్రీమతి లక్ష్మీ నంబియార్ నేటి సమావేశంలో ఎన్నికయినారు.

ఆర్ట్సు కాలేజీలో జులై 8న సంజీవరెడ్డి స్వర్ణోత్సవం

హైద్రాబాద్, జులై 6

ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి స్వర్ణోత్సవాన్ని జులై 8 నాడు ఆర్ట్సు కళాశాలలో జరుపుతారు.

కేంద్ర భారీ పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ఈ ఉత్సవాలను ప్రారంభిస్తారు. విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టరు డి ఎస్. రెడ్డి అధ్యక్షత వహిస్తారు.

ఈ ఉత్సవానికి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప హాజరవుతారు

ఈ స్వర్ణోత్సవం నిర్వహించే విద్యార్థుల సంఘం తరఫున ముఖ్యమంత్రికి "పర్సు" సమర్పించేందుకు నిర్ణయించారు. ఏదేని శాఖలో సువర్ణపతకం బహుమతి ప్రదానం చేయడానికి ఈ డొక్కాన్ని వినియోగించవలసిన దని తెలుస్తున్నది.

సమాజాభివృద్ధి పంచాయతీరాజ్ మంత్రుల సమావేశం

ఆగస్టు 1న ప్రధానిచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జులై 6

కాస్ట్ సమాజాభివృద్ధి పంచాయతీరాజ్ మంత్రుల సమావేశానికి ప్రధాన మంత్రి నెహ్రూ ఆగస్టు ఒకటవ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు.

ప్రప్రథమంగా ఈ సంవత్సరము రాష్ట్రాల వ్యవసాయ సమాజాభివృద్ధి పంచాయతీరాజ్ మంత్రుల సంయుక్త సమావేశం కూడా జరుగుతుంది.

ఆగస్టు రెండవ తేదీన ఈ సంయుక్త సమావేశం జరుగుతుంది.

అత్యవసర పరిస్థితి దృష్ట్యా వ్యవసాయ పారిశ్రామిక కార్యక్రమానికి సంబంధించి ఈ సమావేశం చర్చిస్తుంది.

కేంద్ర సమాజాభివృద్ధి సహకార మంత్రిత్వశాఖ అధికారులు; రాష్ట్రాల డెవలెప్‌మెంట్ కమిషనర్లు జులై 25న సమావేశమవుతారు. శ్రీ గుల్జారీలాల్ నందా ఈ సమావేశంలో ప్రసంగిస్తారు.

గ్రామీణ వాలంటీర్ దళం, రక్షణ లేబర్ బ్యాకులు, యువకుల, స్త్రీల కార్యక్రమం, వ్యవసాయోత్పత్తి, పంచాయతీరాజ్ సాధించిన అభివృద్ధిని ఈ సమావేశాలు చర్చిస్తాయి.

ప్రధానితో శ్రీగోవిందన్ నాయర్ చర్చలు

న్యూఢిల్లీ, జులై 6

కేరళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పి.టి. గోవిందన్ నాయర్ నేడు ప్రధాని శ్రీ నెహ్రూతో కలసి మాట్లాడారు.

కేరళ ముఖ్యమంత్రిపై ఆరోపణలు విచారింపజేయాలని ఇటీవల శ్రీ నాయర్ చేసిన ప్రకటన వివాదానికి తావిచ్చింది. శుక్రవారము నాడు శ్రీ నాయర్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సంజీవయ్యను కూడా కలిశారు.

రైల్వేల నిర్వహణఖర్చు తగ్గించే పరిశోధనలు

బ్రిటన్‌లో కృషి

లండన్, జులై 6

రైలు మార్గముల నిర్వహణ ఖర్చులను తగ్గించేందుకు ఉపయోగపడే పరిశోధనలు బ్రిటన్‌లో జరుగుతున్నవి. త్వరత్వరగా సరుకు రవాణా రైలు పెట్టెలు కదలడానికి వీలుగా గూడ్సు షెడ్‌ల నుంచి ఇంజన్లకు సంకేతమును పంపించే ఎలెక్ట్రానిక్ పరికరములను రూపొందించినారు.

బ్రిటన్‌లో చాలా మార్షలింగ్ యార్డులలో రేడియో సంకేతములను పంపించే ప్రత్యేక పరికరములున్నవి. కంట్రోల్ కేంద్రం నుంచి ఇంజన్ డ్రైవర్కి, ఇంజన్ నుంచి కంట్రోల్ రూమ్‌కు ఈ పరికరముల సహాయంతో సమాచారమును [illegible] అసోసియేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ కూర్చొందించినది ఈ పరికరములను-19 ఇంజన్లకు అమర్చినారుటిని. ఫ్రిల్లోని అసోసియేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ ప్రతినిధి చెప్పారు ఈ సంగతి. ఇంజన్ డ్రైవానికి సామానులు వెళ్లుటెకరుకాకుండా నిలవపెట్టే పాకర్యం కూడా ఉన్నది ఈ పద్ధతిలో.

సమాజాభివృద్ధి పంచాయతీరాజ్ మంత్రుల సమావేశం

ఆగస్టు 1న ప్రధానిచే ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జులై 6

కాస్ట్ సమాజాభివృద్ధి పంచాయతీరాజ్ మంత్రుల సమావేశానికి ప్రధాన మంత్రి నెహ్రూ ఆగస్టు ఒకటవ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు.

ప్రప్రథమంగా ఈ సంవత్సరము రాష్ట్రాల వ్యవసాయ సమాజాభివృద్ధి పంచాయతీరాజ్ మంత్రుల సంయుక్త సమావేశం కూడా జరుగుతుంది.

ఆగస్టు రెండవ తేదీన ఈ సంయుక్త సమావేశం జరుగుతుంది.

అత్యవసర పరిస్థితి దృష్ట్యా వ్యవసాయ పారిశ్రామిక కార్యక్రమానికి సంబంధించి ఈ సమావేశం చర్చిస్తుంది.

కేంద్ర సమాజాభివృద్ధి సహకార మంత్రిత్వశాఖ అధికారులు; రాష్ట్రాల డెవలెప్‌మెంట్ కమిషనర్లు జులై 25న సమావేశమవుతారు. శ్రీ గుల్జారీలాల్ నందా ఈ సమావేశంలో ప్రసంగిస్తారు.

గ్రామీణ వాలంటీర్ దళం, రక్షణ లేబర్ బ్యాకులు, యువకుల, స్త్రీల కార్యక్రమం, వ్యవసాయోత్పత్తి, పంచాయతీరాజ్ సాధించిన అభివృద్ధిని ఈ సమావేశాలు చర్చిస్తాయి.

మాస్కో చర్చలపై 'పెద్ద ఇనుప తెర'

మాస్కో, జులై 6

సిద్ధాంత విభేదాలపై చైనానుండి వచ్చిన కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధివర్గంతో సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గం చర్చల సరళిగాని, చర్చలు జరుగుతున్న ప్రస్తావనగాని ఏమీబైటికి పొక్కకుండా అతి రహస్యంగా ఉంచబడుతున్నది. చర్చలు ప్రారంభమైనట్లు మాస్కో రేడియో ఇంతవరకు ప్రకటించలేదు, చర్చలు ప్రారంభమైన సంగతి తనకేమీ తెలియదని చైనా రాయబార కార్యాలయాధికారి ఒకరి సాయంత్రం అన్నాడు.

నిన్న మాస్కోలేరిన చైనాప్రతినిధి వర్గానికి గతరాత్రి సోవియట్ ప్రతినిధి వర్గం విందునేసినట్లు మాత్రం టాస్ సంస్థ ప్రకటించింది నేడు ప్రధాన చర్చలు ఎత్తయిన గోడలతోఉన్న ఒక ప్రభుత్వ దుర్గ భవనంలో ప్రారంభమైనట్లు - ఉభయ ప్రతినిధివర్గాలూ ఆ భవనంలో ప్రవేశించాయి కనుక - భావించబడుతున్నది, టాస్ కూడా చర్చలను గురించి ఏమీప్రకటించలేదు.

ఈ చర్చలవల్ల ఏమి ప్రయోజనం సంభవించబోదని యుగోస్లావియా అభిజ్ఞవర్గాలు భావిస్తున్నాయి.

మార్పు ఇరోపాలో ఒక్క అల్బేనియా తప్ప మరేదేశమూ చైనా ధోరణిని బలపరచడంలేదు. ఆసియాలో ఉన్న ఉత్తరకొరియా, ఉత్తరవియట్నాం దేశాలైనా ధోరణిని బలపరుస్తున్నప్పటికీ రష్యాను గట్టిగా ఎదిరించడం లేదని యుగోస్లావియా వెలువరించిన ఒక పత్రంలో పేర్కొనబడింది.

రవీంద్రభారతి సాంస్కృతికమండలి

ఈ నెలాఖరుకు రాష్ట్రపతిచే ప్రారంభోత్సవం

(మా విలేఖరి)

హైద్రాబాద్ జులై 6

రవీంద్ర భారతి పాలకవర్గం వారు వచ్చే నెల నుండి రవీంద్రభారతి సాంస్కృతిక మండలిని నిర్వహించాలనిఒక పథకం తయారు చేశారు. ఈ నెలాఖరుకు రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణ ఈ మండలికి ప్రారంభోత్సవం జరుపుతారని తెలుస్తున్నది.

రవీంద్రభారతిపాలకవర్గం నెలకొక ఉన్నతస్థాయి కార్యక్రమాన్ని సమర్పించాలనీ నిశ్చయించి రవీంద్రభారతి సాంస్కృతిక మండలి సభ్యులకు ఉచిత ప్రవేశం ఉంచాలనీ నిర్ణయించింది. రవీంద్రభారతిలో ప్రదర్శించబడే తరతర సంస్థల కార్యక్రమాలకు కూడా యీ రవీంద్రభారతి సాంస్కృతిక మండలి సభ్యులకు కన్సెషన్ సౌకర్యం కల్పించాలన్న ఆలోచన కూడా పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తున్నది. రానున్న ఆరు నెలలకాలకు రెండు నాటకాలు, రెండు సంగీత కచేరీలు, రెండు నృత్యప్రదర్శనలు నిర్ణయించబడ్డాయి. రవీంద్రభారతి సాంస్కృతిక మండలి ప్రారంభోత్సవ నాడు అభిజ్ఞానాటకం లేదా నృత్యనాటకం ఏర్పాటు చేయబడింది.

రవీంద్ర భారతి సాంస్కృతికకార్యక్రమాల సంఘం కన్వీనర్ శ్రీమామిడిపూడి ఆనందం ఈ మండలి పథకాన్ని విలేఖరులకు వివరిస్తూ మండలిసభ్యత్వం 600 లకు పరిమితం చేయబడినదనీ చందా తేడాలను బట్టి వ్యక్తిగతసభ్యత్వ కుటుంబ సభ్యత్వం కాక ప్రథమ ద్వితీయ తరగతుల సభ్యత్వాలుకూడా ఏర్పాటు చేయబడ్డాయనీ తెలియజేశారు.

మణిపూర్ శాసనసభ తొలి సమావేశం

ఇంఫాల్, జులై 6

మణిపూర్ శాసనసభ తొలిసమావేశం జులై 22 న ఏర్పాటుచేయబడి ఉన్నది. ఆనాడే 32 గురు సభ్యులూ ప్రమాణస్వీకారం చేస్తారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్లను ఎన్నుకుంటారు.

రాష్ట్రపతితో గాల్‌బెత్ సమావేశం

న్యూఢిల్లీ, జులై 6

అమెరికా అధ్యక్షుడి ప్రత్యేక దూత జాన్ కెనెత్ గాల్‌బెత్ నేడు సాయంత్రం రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ తరఫున ముచ్చటించారు. వారిద్దరూ ఈ విషయం రాష్ట్రపతితో కలసి విందారగించారు.

మహబూబునగర్ జిల్లాకు ఉపాధ్యక్షుని తొలగింపు

(గోలకొండపత్రిక విలేఖరి)

మహబూబ్‌నగర్, జులై 6

మహబూబ్‌నగరము జిల్లాకు ఉపాధ్యక్షులు శ్రీ నరసింహారావుపట్వారి పనిచేస్తూ గ్రామపంచాయతీ అధ్యక్షులుగా ఎన్నికలయి, జిల్లాకు ఉపాధ్యక్ష పదవికి ఎన్నికలలో పోటీచేసి గెలుపొందడమువల్ల వైఅధికారులు యిట్టి విషయము గమనించి జిల్లాకు ఉపాధ్యక్ష పదవినుండి మరియు గ్రామపంచాయతీ అధ్యక్ష పదవి నుండి తొలగించినట్లు తెలుస్తున్నది.

బాపూజీపురం పంచాయతీ అధ్యక్షుని తొలగింపు

ఖాజీపురము గ్రామ పంచాయతీ కమిటీ అధ్యక్షులగు శ్రీ మానిరెడ్డి వ్యతిరేకముగా [illegible] పంచాయతీ ఉపాధ్యక్షులు [illegible] తీర్మానాన్ని తెచ్చినందుకుగాను [illegible] త్వము తొలగించినట్లు తేటతెల్లమయినది. (స్వ వి)

వ్యవసాయం, పశు చికిత్సా శాస్త్రాల అభ్యాసానికి స్కాలర్ షిప్పులు

న్యూఢిల్లీ, జులై 6

తెలివితేటలు కలిగి, సమర్థులైన విద్యార్థులు వ్యవసాయం, పశుచికిత్సా శాస్త్రాలను అభ్యసించునట్లు ప్రోత్సహించనదలిచినట్లు భారత ప్రభుత్వం 250 స్కాలర్ షిప్పులను మంజూరు చేయటానికి నిశ్చయించిందని భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి జారీ చేసిన ఒక పత్రికా ప్రకటనలో తెలుపబడింది.

ఆ విద్యార్థి యోగ్యతను, అతని రాబడిని ఆధారము చేసుకొని ఈ స్కాలర్‌షిప్పులు మంజూరుచేస్తారు. ఈ పథకం వెంటనే అమలులోకి వస్తుంది.

1963-64 విద్యా సంవత్సరము నుంచి ఈస్కాలర్‌షిప్పులను మంజూరు చేస్తారు.

ప్రవేశ పరీక్షలో నూటికి 60 మార్కులువైగా పొంది, ప్రస్తుతము ఉన్న పశువైద్య కళాశాలలలోగానీ; ప్రస్తుతంచే సమ్మతించబడిన వ్యవసాయ కళాశాలలలోగానీ పట్టభద్రులు కావటానికై వ్యవసాయ శాస్త్రాన్నిగాని, పశుచికిత్సాశాస్త్రాన్నిగానీ పఠిస్తున్న విద్యార్థులకుమాత్రమే ఈ స్కాలర్‌షిప్పులు మంజూరు చేస్తారు.

దేశంలో ప్రభుత్వంచే సమ్మతించబడిన వ్యవసాయ కళాశాలలలో ఆంధ్రప్రదేశ్‌లో తిరుపతి, రాజమండ్రి, హైదరాబాద్ నగరాలలోని వ్యవసాయ కళాశాలలుకూడా వున్నాయి.

ఈ స్కాలర్‌షిప్పులకు సంబంధించిన నిబంధనలు, దరఖాస్తు ఫారాలను [illegible] అర్హులకు పంపబడుతాయి. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, న్యూఢిల్లీకి దరఖాస్తులు పెట్టుకోవాలని విద్యార్థులకు సలహా. ఆ దరఖాస్తులను [illegible] అధిపతి ద్వారా పంపాలి.

136 ప్రభుత్వోద్యోగులపై అవినీతి నేరాలు

న్యూఢిల్లీ, జులై 6

గత మే నెలలో 136 మంది ప్రభుత్వోద్యోగులపై అవినీతినేరాలు ఆరోపించబడ్డాయి.

అనుమానితులలో 28 మంది గజిటెడు ఉద్యోగులు; ఆర్గురు కమిషనర్లు ఆఫీసర్లు; ఒకరు రక్షణశాఖకు చెందినవారు; కేంద్రవాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ, ఆర్థిక రక్షణ వ్యవహారాల సమన్వయ శాఖ ఆర్థిక మంత్రిత్వశాఖ నిర్మాణాలు, గృహాలు, పునరావాసకల్పన మంత్రిత్వశాఖలకు చెందిన ముగ్గురు; విదేశవ్యవహారాల మంత్రిత్వశాఖ, ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి వ్యవహారాల శాఖ, గనులు, ఇంధన వ్యవహారాలశాఖ, రైల్వేలు రవాణాశాఖ, యూనియను ప్రాంతం, ప్రభుత్వ వాణిజ్య సంస్థ, హిందుస్థాన్ విమానాల కంపెనీలకు చెందినవారు ఇక్కడ అన్నారు.

సగరంలో నేడు

"సదరన్ [illegible]" పై పరిశోధనా పత్రం సమర్పించి, పి. హెచ్. డి పొందిన శ్రీ బొడ్డపాటి కుటుంబరాయశర్మను నవ్య సాహితీ సమితి నారాయణగూడాలోని వై. యమ్. సి. ఏ హాలులో సాయంత్రం 5-30 గంటలకు అభినందిస్తున్నది. ఈ అభినందనోత్సవానికి ఖండవల్లి లక్ష్మీరంజనం అధ్యక్షత వహిస్తారు. డాక్టర్ కె. గురుమూర్తి, అప్పారావు ప్రసంగిస్తారు.

తృతీయ ప్రణాళిక అభివృద్ధి పట్ల భరత్‌రామ్ విచారం

గుంటూరు, జులై 6

తృతీయ ప్రణాళికలో మందకొడిగా అభివృద్ధి జరుగుతున్నందుకు సచారం వ్యక్తపరుస్తూ, సత్వరమే విధానాలను పునర్వ్యవస్థీకరించకపోతే అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిగా అమలు పరచలేమని భారత పారిశ్రామిక వాణిజ్య సమాజ అధ్యక్షులు శ్రీ లాల భరత్‌రామ్ ఇక్కడ అన్నారు.

బొంబాయికి చెందిన లిటిల్ బాలే నాట్య బృందం

లెబనాన్, రష

నగరంలో 12 వ తేదీన ఛేబర్ ప్రసంగం

హైద్రాబాదు, జులై 6

గాంధీ స్మారకనిధి, కస్తూర్బా స్మారక ట్రస్టు. సర్వోదయ మండల్, హరిజన సేవక సంఘం. ఇతర సంస్థల కార్యకర్తల నుద్దేశించి శ్రీ యు.ఎన్. ఛేబరు జులై 12వ తేదీనాడు గాంధీ భవన్‌లో ప్రసంగిస్తారు.

అన్ని విధములైన
గ్లాస్ - ఫ్రేమ్ - ప్లేయిట్ - హార్డ్‌బోర్డు
మొదలగు మీకు కావలసిన వాటికొరకు
సంప్రదించండి:
ఈశ్వరీ గ్లాస్ స్టోర్స్,
ప్రొ. మొలల హనుమంతరావు,
గ్లాస్, ఫ్రేమ్, పిక్చర్ మర్చంట్స్,
తోపుఖానారోడ్, ఉస్మాన్‌గంజ్ సమీపమున,
హైదరాబాద్ - (ఆం. ప్ర.)

మల్టి కాంప్లెక్స్
ఇంజక్షను
నరముల బలహీనతకు, అనేక రకములైన విటమిన్‌ల లోపమువలన కలుగు బాధలకు,
రామ్ బాణము, 10 మి.లి. వయలు రు. 3-50 పోస్టేజి రు. 1-25
ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ- 2.

మహా కాంబినేషన్ సందర్భమున
ప్రతి రోజు ఆటలు;
ఉదయం 10-30 గం॥
ప్యారడైజ్ టాకీసులో
రాష్ట్రపతిచే బహుమతినందుకున్న
రవుల్ పిక్చర్స్
నిత్యకల్యాణం పచ్చతోరణం
(తెలుగు)
నటీనటులు :-
కృష్ణకుమారి, సంధ్య, సూర్యకాంతం, రాజశ్రీ, సి.ఎస్.ఆర్. చలం, రమణారెడ్డి, గుమ్మడి

చేజే చూడండి
టోల్లా ప్రొడక్షన్స్
పరువు ప్రతిష్ఠ
తా॥ అంజయ్య, ఎన్.టి.రామారావు, కన్నాంబ, సుమ్మడి, గిరిజ తదితరులు. కార్యకాంతం.

నూర్ మహల్
(అబిడ్స్) హైద్రాబాద్
ఆటలు 3-15, 6-30, 9-30
15 వ వారం
అనుపమ ఫిలిమ్స్:
ఈడూజోడూ
(తెలుగు)
అమర్ - దిల్కుషాగూడ.
ఆటలు: 2-30, 6-00, 9-30.
నేడు అర్ధరాత్రి 1-0 గం॥ ప్రత్యేకఆట.
3 వ వారం:
వెంకటలక్ష్మి—ఖమ్మంమెట్
—పూర్ణా పిక్చర్స్ రిలీజ్.

మనోహర్ - సికింద్రాబాద్
నేడు, రేపు
మ॥ 9-45కు ప్రత్యేకఆట
మధుకర్ పిక్చర్స్:
మనోహర్
(తెలుగు)
దర్శకత్వం: ప్రసాద్.
తా: కన్నాంబ, గిరిజ, టి. ఆర్. రాజకుమారి, పండరీబాయి, శివాజీగణేశన్, సదాశివరావు.

శోభకృత్ సం॥ ఆషాఢ బ॥ పాడ్యమి
రా 7-10 మొ॥ సా 2-32
రా వ 11-46 మొ॥ 12-25 వరకు
(శాలివాహన శకము: 16-4-1885)
7-7-1963 ఆది వారము

శోభకృత్ సం॥ ఆషాఢ బ॥ విదియ
రా 3-27 ఉ॥ సం॥ 3-15
రా వ 7-18 మొ॥ 8-55 వరకు
(శాలివాహనశకము: 17-4-1885)
8-7-1963 సోమవారము

శోభకృత్ సం॥ ఆషాఢ బ॥ తదియ
రా 2-27 శ్రవణం ప 3-32
రా వ 7-31 మొ॥ 9-6 వరకు
(శాలివాహన శకము: 18-4-1885)
9-7-1963 మంగళవారము

"ప్రాణాయామము క్రమమునఁ బ్రాణోత్పీడనము గాని భంగి నడుపుచున్ ఘోణాగ్రస్థితి విషయ శ్రేణి దొఱఁగి యుండి యోగసిద్ధతఁ బడయున్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

7 జూలై 1963

ఆది వారము

విద్యా రంగములో ప్రయోగాలు

—(o)—

ఇటీవల ఢిల్లీలో మూడు రోజుల పాటు వివిధ రాష్ట్రాల విద్యాశాఖ కార్యదర్శులసమావేశము జరిగినది. ఈ సమావేశములో జరిగిన చర్చల ఫలితముగా ప్రస్తుత మన విద్యా విధానము ప్రత్యేకించి సెకండరీ విద్య కు సంబంధించినంతవరకు విజయవంతము కాలేదని తేలినట్లు పత్రికలలో వార్తలు ప్రకటితమైనవి; అంటే వివిధ రాష్ట్రాల విద్యాశాఖ కార్యదర్శులు, కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ నేడు అమలులో ఉన్న సెకండరీ విద్యా విధానపు వైఫల్యాన్ని ఒప్పుకొనినట్లు భావించబడినది. కాని విద్యాశాఖ కార్యదర్శుల సమావేశములో ప్రస్తుత విద్యా విధానపు వైఫల్యము అంగీకరించబడినట్లు వచ్చిన వార్తలు నిజముకాదని, కొత్తగా యిటీవల ప్రవేశపెట్టబడిన బహుళార్థ సాధక సెకండరీ విద్యా విధానము యెంత విజయవంతము కావలెనో అంత విజయవంతము కాలేదని విద్యాశాఖ కార్యదర్శుల సమావేశము అభిప్రాయ పడినదని కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి ఒక వివరణను ప్రకటించినారు. ఏ వివరణలు యెట్లున్నప్పటికిని విద్యా శాఖ అధికారులకుగాని, మన విద్యావేత్తలకు గాని విద్యా వ్యవస్థను గురించి ఒక స్పష్టమైన, నిశ్చితమైన అభిప్రాయము ఉన్నట్లు కనబడుట లేదు; యీరోజు మన విద్యా వ్యవస్థలో పూర్తిగా గందరగోళము వ్యాపించి యున్నదని చెప్పవచ్చును.

మన విద్యా వ్యవస్థలో రోజుకొక ప్రయోగము జరుగుచున్నది; రోజుకొక విధానము ప్రవేశపెట్టబడుచున్నది. ఒకేసారి, ఒకేస్థాయిలో రెండుతీరుల విద్యా విధానము అమలుజరుగుచున్నది. ఏ విధానము యెటువంటి ఫలితాలు నీయగలదు, యేది యెంతవరకు ఆచరణ సాధ్యము కాగలదు అను దృష్టి మన విద్యా శాఖలకు లేనట్లున్నది. ఒక పద్ధతి, పథకము, ప్రణాళిక అన్నది లేకుండా అశాస్త్రీయముగా ప్రయోగాలు జరుపుచుండుటవలన మన విద్యా విధానము అస్తవ్యస్తముగా, అవ్యవస్థితముగా, అయోమయముగా తయారయినది. స్వాతంత్ర్యము దొరికిన నాటికి మన దేశములో అమలునందున్న విద్యా విధానము మన దేశ అవసరాలకు పనికిరానిదని, యీ విద్యా విధానము స్థానములో స్వతంత్ర భారత దేశానికి అనుగుణమైన, ఆవశ్యకమయిన నూతన విద్యా విధానమును రూపొందించవలసి యున్నదని అందరి యేకగ్రీవ అభిప్రాయము. కాని పాత విద్యా విధానము స్థానములో ప్రవేశపెట్టబడవలసిన నూతన విధానము యొక్క స్వరూప స్వభావాలు యెట్టివి? యీ ప్రశ్నకు సరియగు సమాధానము దొరకనందు వలననే అనేకమైన ప్రయోగాలు, వాటి వెంట అనర్థాలు జరుగుచున్నవి.

ఇదివరకున్న ఇంటరు మీడియట్ కోర్సును రద్దుపరచి పి.యు.సి. కోర్సును, అటుతరువాత మూడు సంవత్సరాల డిగ్రీ కోర్సును ప్రవేశపెట్టుట జరిగినది. ఇది కొంతవరకు సమంజసముగానే యున్నది; ఉన్నత పాఠశాలనుండి ప్రాంతీయ భాషలో విద్యాబోధన పొందిన విద్యార్థులు విశ్వవిద్యాలయములో ఆంగ్లభాషలో విద్యార్జన చేయడానికి ముందు ఒక సంవత్సరము పాటు పి. యు. సి. లో శిక్షణ పొందవలసి యుండును. ఇది గుడ్డిలో మెల్ల వలె నున్నది; కాని యిది గూడ మన విద్యావేత్తలకు నచ్చనట్లున్నది. పి.యు.సి. కోర్సు ప్రత్యేక ప్రతిపత్తిని రద్దుపరచి, కళాశాలనుండి విడగొట్టి, పన్నెండవ తరగతిగా ఉన్నత పాఠశాలలో ప్రవేశపెట్టి బహుళార్థ సాధక పాఠశాలలను రూపొందించవలెనను ఉద్దేశ్యము కలిగినది. దీనితోపాటే యింతవరకు పదియవ తరగతిగా పరిగణింపబడుచున్న మెట్రిక్ లేషన్ పదకొండవ తరగతిగా మార్చబడినది; దీని ప్రయోజనము యేమిటో తెలియదు. శాస్త్రీయ, సాంకేతికపరిజ్ఞానాలు, సమర్థులు, సుశిక్షితులు అయిన అధ్యాపకులు సమృద్ధిగా ఉన్నప్పుడే బహుళార్థ సాధక విద్య విజయవంతము కాగలదు. ఆర్థికమైన యిబ్బందుల దృష్ట్యా మనము అన్ని పాఠశాలలలోను బహుళార్థ సాధక విద్యను ప్రవేశపెట్టలేము. అందుచేత "ద్వంద్వ" విద్యావిధానము అమలుజరుగక తప్పదు. ఇందువలన దేశములో సౌష్ఠవమైన విద్యా విధానము రూపొందజాలదు. మన విద్యావేత్తలు విద్యాశాఖాధికారులు యీ విషయాలనన్నిటిని గమనించవలసి యున్నది. అనవసరమైన ప్రయోగాలను జరిపి విద్యాప్రమాణాలకు విఘాతము కలిగించుట యెంతమాత్రమును ప్రయోజనకారి కాదు.

—....

శాశ్వత విశ్వశాంతి సాధనపట్ల కెన్నడీ ఆశాభావం

హాయన్నిస్ రేవు, జులై 6

శాశ్వత విశ్వశాంతి సాధింపబడగలదన్న ఆశాభావాన్ని ప్రసిడెంటు కెన్నడీ కృశ్చేవుకు పంపిన ఒక సందేశములో వ్యక్తపరిచారు.

జులై 4వ తేదీన జరిగిన స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కృశ్చేవు కెన్నడీకి ఒక సందేశం పంపారు.

అందులో మానవజాతి మనుగడకు శాంతి ఆవశ్యకతను నొక్కిచెప్పారు.

ఉభయ దేశాలు శాంతి సాధనకు అవిరళకృషి సల్పితే తప్పకుండా సిద్ధించగలదని కెన్నడీ తమ లేఖలో పేర్కొన్నారు.

సహకారోద్యమరంగంలో ప్రభుత్వ శాఖల మితిమీరిన జోక్యానికి స్వస్తి చెప్పాలి

జాతీయ అంతర్జాతీయ జూడ్యాలకు "సహకారం" దివ్యౌషధమని ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జులై 6

సహకారోద్యమ రంగంలో మరియు ప్రభుత్వ రంగంలో చేపట్టిన సంస్థల కార్యకలాపాలలో ప్రభుత్వశాఖల కలుగుచేసుకుటున్న "మితిమీరిన జోక్యానికి" స్వస్తి చెప్పాలని ప్రధాన మంత్రి నెహ్రూ నేడిక్కడ అన్నారు.

41వ అంతర్జాతీయ సహకార దినోత్సవ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు చేసిన ఒక సభలో ప్రధాని ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

సహకారోద్యమంలో ప్రభుత్వం జోక్యం కల్పించుకోవడంవల్ల ఆ వ్యవస్థ బలహీనం అవుతోందనీ దాన్ని అభివృద్ధి చెందనీయరని ఆయన అన్నారు.

ప్రభుత్వం జోక్యం ఉండరాదన్నదనే సోషలిజం పట్ల తనకుగల విశ్వాసమనీ ఆయన అన్నారు.

సహకారోద్యమరంగంలో అధికార జోక్యం ఉండరాదన్న తన అభిప్రాయము విమర్శకు తావు ఇవ్వదనే తాను భావిస్తున్నట్లు ఆయనచెప్పారు.

వివిధ కారణాలవల్ల తాను సోషలిజం విశ్వాసిస్తు ప్రధానముగా మితిమీరిపోతున్న పైచేటు. స్వప్రయోజక వర్గాల ప్రమేయంతొలగించాలన్నది కూడా ఒకటని ఆయన అన్నారు.

ప్రజాపేటు రంగంలో కూడా సాధారణ పాలసీలకు సంబంధించినంతవరకే ప్రభుత్వం కంట్రోలు ఉంటుందనీ, వాస్తవంగా చేయగలసినపని ఆ సంస్థకు సంబంధించిన వారే చేస్తారని వారికి స్వాతంత్ర్యం ఇవ్వబడుతుందని నెహ్రూ అన్నారు.

సహకారోద్యమం సోషలిస్టు సమాజ సిద్ధాంతానికి తగినట్టుగా ఉందని నెహ్రూ చెప్పారు.

దేశీయ, అంతర్జాతీయ జూడ్యాలకు సహకారం ఔషధం లాంటిదని నెహ్రూ అన్నారు.

త్వరలో కాక్‌పోయినప్పటికీ ప్రపంచమనుగడకై ఒక ప్రపంచం ఏర్పడకొనడం అనివార్యమని ప్రధాని అన్నారు.

సైద్ధాంతిక సంఘర్షణల విషయం పేర్కొంటూ, సహకార సిద్ధాంతం వల్ల అట్టి సంఘర్షణలు అనేక సమసిపోగలవన్న తమ ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

ఉద్రిక్త వాతావరణాన్ని తొలగించడానికి సహకారోద్యమమే శరణ్యమని ఆయన చెప్పారు.

ప్రభుత్వం కేవలం సలహా, సహాయం చేసి, ఎట్టి జోక్యం కల్పించకుండా ఉంటే సహకారోద్యమం గట్టి పునాదులతో అభివృద్ధి చెందగలదని ఆయన అన్నారు.

బల్గేరియాలో జలశక్తి మూలాధారాలు

న్యూఢిల్లీ, జులై 6

బల్గేరియాలో మొత్తం 20 వేల కిలోమీటర్ల పొడవుగల 541 నదులు ఉన్నాయి. (దానిమొత్తం వైశాల్యం 110,000 చ॥కి.) ఇవికొండలమీదినుండి దిగివస్తూ వుంటాయి కాబట్టి చాలా జలపాతాలున్నాయి. ఇవివిద్యుచ్ఛక్తికి మూలాధారం. ఈ జలశక్తి మొత్తం 38.000 మిలియన్ కిలోవాట్ గంటలని అంచనావేయబడింది. అందులో 22000 మిలియన్ కిలోవాట్ గంటల శక్తిని వినియోగపరచవచ్చును. మొత్తం 10నుండి 12 వందల కోట్ల కిలోవాట్ గంటల విద్యుచ్ఛక్తి నుత్పత్తి చేయగల జలవిద్యుత్కేంద్రాలను నిర్మించవచ్చును.

ఈ సహజసంపదను వినియోగించుకోవడం 15 వర్షక్రితం మొదలైంది. 14 పెద్ద ఆనకట్టలు నిర్మించబడ్డాయి. వాటి మొత్తం కెపాసిటి 200 కోట్ల ఘనమీటర్ల నీరు. జలవిద్యుత్ కేంద్రాల మొత్తం కెపాసిటి 9 రెట్లు పెరిగింది, వాటి సాలు ఉత్పత్తి 200 కోట్ల కిలోవాట్ గంటలు. మున్ముందు జలవిద్యుత్ కేంద్రాల నిర్మాణము యింకా ఎక్కువవుతుంది. త్వరలో కొన్ని కొత్త కేంద్రాలు ఉత్పత్తి ప్రారంభించనున్నాయి.

రొడోప్ పర్వతాలలో నిర్మించబడుతున్న డాస్పత్-క్రిచిమ్ విద్యుత్ కేంద్రము నాల్గవపంచవర్ష ప్రణాళికలోని పెద్దప్రాజెక్టులలో ఒకటి. దాని జలాశయం లోతు 140 మీటర్లు. ఆరు విద్యుత్ కేంద్రాలుంటాయి. అవి సాలుకు 100కోట్ల కి. వా. గంటల విద్యుచ్ఛక్తి నుత్పత్తి చేస్తాయి.

1980నాటికి దేశంలోని జలశక్తి సంపదలు చాలావరకు వినియోగములోకి వచ్చి మొత్తం సాలుకు విద్యుదుత్పాదన 55 బిలియన్ కిలోవాట్ గంటలవుతుంది.

మహేశ్వరం సమితి ఉపాధ్యాయ సంఘం ఎన్నికలు

మంకాల, జులై 6

ఇబ్రాహీంపట్నం తాలూకాలోని మహేశ్వరం పంచాయతీ సమితి ప్రాథమికోపాధ్యాయులు జూన్ 29నాడు మంకాల పాఠశాల ప్రధానోపాధ్యాయుని అధ్యక్షతన సమావేశమై తమ సంఘానికి ఈక్రింది సభ్యులను ఎన్నుకొన్నారు:

మంచాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దివాకర్ రెడ్డి అధ్యక్షులు. తిమ్మాపూరు ప్ర. ఉ. శ్రీ టి. రామయ్య ఉపాధ్యక్షులు, శ్రీ ఐ. రామకిష్టారెడ్డి తుమ్మలూరు, శ్రీ సయ్యద్ అబ్దుల్ రహీము ముచ్చర్ల సహాయ కార్యదర్శులు, శ్రీ వెంకట రెడ్డి కందుకూరు కోశాధికారి ప్రధానకార్యదర్శి ఎన్నిక జరుగువరకు శ్రీ ఐ. రామకృష్టారెడ్డి (సహాయ కార్యదర్శి) ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

—....

నగర వైదిక ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యమున కారవాన కుల్కుంపురా ఆంజనేయ దేవాలయమున 7 జులై ఆదివారము ఉదయం గం॥ 8నుండి 10వరకు యజ్ఞము, భజనలు, కె. శంకరయ్యఆర్యగారి ఉపన్యాసము పం॥ మున్నాలాల్ మిశ్రగారిచే వేదోపదేశము జరుగును.

ఇంజనీరింగు వృత్తులలో చేరగోరే అభ్యర్థుల అభిరుచి తెలుసుకొనేందుకు పరీక్షలు

న్యూఢిల్లీ, జులై 6

ఇంజనీరింగు వృత్తులలో చేరగోరే అభ్యర్థులకు వారి అభిరుచిని గురించి తెలుసుకొనే నిమిత్తము 1963 జులై నెలలో ఢిల్లీలో అన్ని పారిశ్రామిక శిక్షణ కేంద్రాలలోనూ, దేశములో ఇతర ప్రాంతాలలో ఎంచుకొన్న 13 సంస్థలలోనూ నాలుగ పరీక్షలు నిర్వహించాలని కేంద్రప్రభుత్వ కార్మిక, ఉపాధికల్పన మంత్రిత్వశాఖకు చెందిన ఉపాధి కల్పన శిక్షణ డైరెక్టర్ జనరల్ కార్యాలయము నిర్ణయించింది. ఈ సంస్థలకు శిక్షణార్థులను యెన్నిక చేయడానికి ఇటువంటి పరీక్షలు నిర్వహించడము ఇదే ప్రథమము కావడంచేత ఈ కార్యక్రమము ఒక నమూనా పథకము క్రింద ప్రారంభించబడింది.

ఈ పరీక్ష అభ్యర్థుల ఇంటర్వ్యూకు ముందు జరుగుతాయి. ఈ పరీక్షా ఫలితాలను అభ్యర్థుల ఎన్నికల బోర్డులకు అందచేస్తారు.

....—

నీటి సరఫరాపై అజమాయిషీకి షరతు

5 యేండ్లపాటు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలని కార్పొరేషన్ స్థాయీ సంఘం సిఫార్సు

హైద్రాబాదు, జులై 6

రాష్ట్రప్రభుత్వం యేటా రూ. 8 లక్షల చొప్పున 5 యేండ్లవరకు గ్రాంటులు యిచ్చే షరతుపై నగర కార్పొరేషన్ సరిహద్దులకు చెందిన నీటి సరఫరా వ్యవహారాన్ని హైద్రాబాదు వాటర్ వర్క్సుశాఖ నుంచి హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ స్వీకరించాలని కార్పొరేషన్ స్థాయీ సంఘం సమగ్ర చర్చల అనంతరం సిఫార్సు చేసింది. సికింద్రాబాదులో సికింద్రాబాదు కార్పొరేషన్ శాఖయే నీటి సరఫరా నిర్వహణపై అధికారం కలిగివున్నది.

నల్లవాగు ప్రాజెక్టుకు కేంద్రం అనుమతి

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ బాగారెడ్డి వెల్లడి

సంగారెడ్డి, జులై 6

8కోటి లక్షల రూపాయల వ్యయంతో కూడుకున్న "నల్లవాగు ప్రాజెక్టు"ను కేంద్ర నీటి, విద్యుచ్ఛక్తి కమిషన్ ఆమోదించిందని జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ యమ్. బాగారెడ్డి నేడు ఇక్కడ తెల్పారు.

ఈ ప్రాజెక్టు స్థలము నారాయణఖేడ్‌లో ఉన్నది. అది పూర్తి కావసున్నది కూడా. దీని క్రింద 6 వేల ఎకరాల భూమి సాగుబడి కాగలదు.

....—

మహబూబ్‌నగర్ జిల్లా హరిజన సేవక సంఘం దుస్థితి

(గోలకొండ పత్రిక విలేఖరి)

మహబూబునగర, జులై 6

మహబూబునగర్ జిల్లాలో హరిజనాభ్యుదయమునకు గత సంవత్సరము జిల్లా హరిజన సేవక సంఘము అను పేరుతో ఒక సంఘము ఏర్పడి ఈ సంవత్సరము జనవరి మాసములో జిల్లాకర్లలో వార్షిక సభ వైభవముగా జరిగినది. ఈ సభానంతరము ఈ సంఘ కార్యకలాపాలు ఎలాంటివో, కార్యాలయం ఎచ్చటనో ఇంతవరకు తెలియడములేదు. ఒక కార్యదర్శి కల్వకుర్తి తాలూకాలో, మరో కార్యదర్శి నాగర్‌కర్నూల్ తాలూకాలో, ఇంకో కార్యదర్శి మహబూబునగరములో నున్నారని తెలిసినది. సభ్యులంతా యు. ఎల్. ఎ. లు, ఎం. పి. లు, యం. ఎల్. సి. లు ఉన్నారట. అందువల్ల వీరందరినీ సమావేశపరచుట కష్టముగా వున్నదని సంఘ అధ్యక్షులు పత్రికా విలేఖరుల ఇష్టాగోష్ఠి సమావేశములో వెల్లడించారు. హరిజనులు చాలా మంది ఈ సంఘము ద్వారా తమకు మేలుచేకూరగలదని ఆశించుచున్న వర్తమానంలో ఈ సంఘము నామమాత్రంగా ఉండుటచాలా శోచనీయమని ఇచ్చట భావించబడుచున్నది.

జహీరాబాదు కమ్యూనిస్టు పార్టీచే సంతకాల ఉద్యమం

వివిధ పన్నుల పట్ల నిరసనగా

జహీరాబాదు, జులై 6

నిర్బంధ పొదుపు పథకం, అధిక ధరలు ప్రభుత్వం విధించిన వివిధ పన్నులకు వ్యతిరేకంగా జులై 15 నుంచి ఆగస్టు 15 వరకు సంతకాల ఉద్యమాన్ని ప్రారంభించడానికి జహీరాబాద్ తాలూకా కమ్యూనిస్టు పార్టీ నిర్ణయించుకుంది.

ఈ కమ్యూనిస్టు పార్టీ సభలను ఏర్పాటు చేస్తుంది. ఈ కాలంలో తాలూకా అంతటా ప్రదర్శనలు జరుపగలదు.

....—

చైనా వ్యతిరేక ప్రచారానికి ప్రపంచ మహిళా సభను వాడుకున్నారట

ప్యారిస్, జులై 6

మాస్కోలో ఈటీవల జరిగిన ప్రపంచ మహిళల మహా సభను చైనా వ్యతిరేక ప్రచారానికి వినియోగించుకున్నారని నవచైనా వార్తా సంస్థ నిన్న జారీ చేసిన ఒక ప్రకటనలో పేర్కొన జరిగింది.

ఈ మహాసభ సమావేశంలో సూత్రప్రాయంగా అనేక విరోధాలు తలఎత్తినవనీ, కొందరు వ్యక్తులు మహిళల అంతర్జాతీయ ప్రజాస్వామిక సమస్యా ఉద్యమ ఐక్యతను కించపరచే ఉద్దేశ్యముతో తమ ప్రాబల్యాన్ని రుద్దడానికి ప్రయత్నం చేయడం వల్ల సంఘర్షణ ప్రారంభమైనదని ఈ వార్తాసంస్థ వ్యాఖ్యానించింది.

సామ్రాజ్య వాదుల ఉద్దేశాలకనుగుణంగా ఈ మహాసభ అనేక ప్రశ్నలను ఆమోదించినందుకు ఈ వార్తా సంస్థ దూషించింది.

మహబూబ్‌నగర్‌లో భూదాన భూముల పంపిణీకి నిర్ణయం

(గోలకొండ పత్రిక విలేఖరి)

మహబూబునగరం, జులై 6

స్థానిక కలెక్టరేటులో ఈ నెల 12వ తేదీన జిల్లా రెవిన్యూ అధికార్ల సమావేశము జరిగినది. ఆంధ్రప్రదేశ్ భూదాన్ యజ్ఞ కమిటీ సభ్యులు శ్రీ ఉమ్మెత్తల కేశవరావు ఈ సమావేశానికి హాజరైనారు.

రెవిన్యూ అధికార్లు భూములకు సంబంధించిన వ్యవహారములు చర్చించిన తర్వాత శ్రీ ఉమ్మెత్తల కేశవరావు ప్రసంగిస్తూ సమాజములో ఆర్థిక సమానతకై శాంతియుతంగా భూదాన యజ్ఞోద్యమము సాగిపోవుచున్న ఈనాడు రెవిన్యూ అధికార్లు అధికార దృక్పథముతోకాక తమ కర్తవ్యమని భావించి సమాజసేవకై పూనుకోవాలి. ఈజిల్లాలో దాదాపు 80000 యకరముల భూమి పంపిణీకి సిద్ధముగా నున్నది. పంపిణీ నిర్వహణకై అనుకూల వాతావరణం కల్పించుకోవలయునని ప్రసంగించారు. ఈ పంపిణీ కార్యక్రమం రాబోవు ఆగస్టు 10నుండి సెప్టెంబరు 17వ తేదీ వరకు జిల్లా మొత్తంలో నిర్వహించాలని ఈ సమావేశములో నిర్ణయించబడినది.

రైతుకు చిరకాల శత్రువు ఎడారి మిడత

పంటలను నాశనంచేసేవి సుమారు 5000 రకాల కీటకాలు వున్నాయి. అయితే వాటన్నిటిలోకీ ఎడారి మిడత అతి భయంకరమైంది. సుమారు ఒక 60 దేశాలకు లేదా భూభాగాలకు ఈ ఎడారి మిడతపీడ వుంది. ఆసియా, ఆఫ్రికా ఖండాలలో 301.9 లక్షల చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో తరచు ఈ మిడతల వలన సర్వము నాశనమౌతుంటుంది. 3000 లక్షలకు పైచిలుకు ప్రజలు, అంటే ప్రపంచ జనాభాలో ఎనిమిదోవంతు ఈ మిడతల బాధకు తరుచు గురౌతుంటారు.

ఎడారి మిడతకు ఆపేరు ఎడారితో దానికున్న సంబంధాన్నిబట్టే వచ్చింది. ఈ మిడతలు ఎడారిలోనే వర్ధిల్లుతుంటాయి. ఆఫ్రికా పశ్చిమతీరము నుంచి భారతదేశమువరకు, ఈ విశాల ప్రాంతములో ఈ ఎడారి మిడత కనిపిస్తుంది. వ్యవసాయం బాగా అభివృద్ధిచెందిన మొరాక్కో, అల్జీరియా, ఇథియోపియా, కెన్యా, ఇరాక్, ఇరాన్, పాకిస్తాన్, భారతదేశం వంటి దేశాలు ఈ ప్రాంతములోనే వున్నాయి. ఈ మిడతల బెడద నుంచి ఈ దేశాలే అధికంగా భయపడవలసి వున్నది. తక్కువ సారవంతమయిన ప్రాంతాలలో ఈ మిడతల దండు దాడిజరిపితే ప్రజలు తిండిలేక మలమలా మాడిపోతారు; జననష్టం కలుగుతుంది.

ఈ ఎడారి మిడతలమూలాన అనేక కారణాలవలన ప్రమాదం సంభవిస్తుంది. మిడతలగుంపు ఒకదాన్నుంచి అనేక మిడతల గుంపులు బయలుదేరుతాయి. ఇవి కొద్ది రోజులలో వందలాది మైళ్ళు ప్రయాణం చేస్తాయి. రకరకాలయినచెట్లమీదవాలి ఆకులను తినేస్తాయి. ఒకచదరపు కిలోమీటరు పరిమాణముగల ఒకదండు ఒకరోజులో 408 మెట్రిక్ టన్నులు బరువుండే ఆకులు అలాన్ని తింటుంది.

మిడతలు తొమ్మిదిరకాలు. వీటిలో ఎడారి మిడతలన్నింటిలోకి ఎక్కువ నాశనకారి.

ఎడారి మిడత విపరీతంగా గ్రుడ్లు పెట్టుతుంది. ఒకనెలనుంచి రెండునెలలలోపలఅడమిడత ఒక్కొక్కటిసుమారు 500 గ్రుడ్లు పెట్టుతుంది. మూడు, నాలుగు నెలలలో ఆడమిడతలు, మగమిడతలు అన్నీచనిపోతాయి. ఆలోగా కొత్తమిడతలు పెరుగుతాయి. అవి మరల గ్రుడ్లుపెట్టుతాయి. మరలకొత్త మిడతలు రావటం జరుగుతుంది.

మిడతల దండు

భారత దేశములో ఈ మిడతల దండు చాలావరకు ఏప్రిల్ నుంచి అక్టోబరు లోపల కనిపిస్తుంటాయి. ఇవి గంటకు 20.8 కిలోమీటర్ల వేగములో ప్రయాణం చేస్తాయి. ఇవి రోజుకు 64 నుంచి 112 కిలోమీటర్ల దాకా ప్రయాణం చేయగలవు. దీనిని బట్టిచూస్తే మిడతల దండు ఒకనెల రోజులలో 3200 కిలోమీటర్లు, అంతకు మించి దూరం ప్రయాణం చేయగలిగినట్లు కనిపిస్తుంది.

మిడతల దండుల పరిమాణం, చిక్కనితనం గూడా ఒక్కొక్కదానికి ఒక్కొక్క విధముగా వుంటుంది. సుమారు 451.50 చదరపు కిలోమీటర్ల పరిమాణముగల పెద్ద మిడతల దండు ఒకటి 1952లో రాజస్థాన్‌లో కనిపించింది. ఇంతవరకూ ప్రపంచంలో కన్పించిన వాటిలో అన్నిటిలోకీ సుమారు 774 చదరపు కిలోమీటర్ల పరిమాణముగల పెద్దది. సామాన్యముగా దట్టంగా వుండి ఒకచదరపు కిలోమీటరు పరిమాణముగల మిడతల దండులో 880 లక్షల మిడతలు వుండవచ్చు. వాటిబరువు 408 మెట్రిక్ టన్నులకు పైగా వుంటుంది.

మిడతలవలన వచ్చే ప్లేగు వ్యాధి భారత దేశములో అప్పుడప్పుడు వస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ మిడతల దాడి వలన 1926-31 మధ్య రూ. 10 కోట్లు, 1940-46 మధ్య రూ. 2 కోట్లు, 1949-50లో రూ.2.07కోట్లు విలువచేసే పంట నష్టమైనట్లుఅంచనా. మిడతలను నాశనం చేయటానికయి తగుచర్యలనుతీసుకోటానికి ముందున్న పరిస్థితి యిది. ఈ మిడతలవలన యిప్పటికీ బాగా నష్టం సంభవిస్తున్నది. ఉదాహరణ చెప్పాలంటే, 1961లో వీటి వలననష్టమయినపంటవిలువ రూ. 30 లక్షలకుమించిఉన్నదనిఅంచనా వేశారు.

నివారణ చర్యలు

ఈ మిడతల నివారణకు వీటి గ్రుడ్లను ధ్వంసంచేయటం, యివి గ్రుడ్లు పెట్టిన ప్రాంతాలను నీటితో నింపేయటము, లేదా దున్నటమువంటి పాత పద్ధతులను యిప్పుడు అనుసరించటంలేదు. మద్దెళ్లు, డబ్బాలను ప్రయోగించి మిడతలను చెదరగొట్టటమన్న పాత పద్ధతిగూడా వృథాశ్రమే అని చెప్పాలి. ఎందుకంటే అది విజయవంతముగా నిర్వహించబడినప్పటికీ దాని వలన ఒకరి కష్టాన్ని మరొకరికి తరలించటం తప్ప మరొకటిలేదు. విషముగా పనిచేయటానికి తవుడు, ఊక, రంపపు పొడి లేదా గుర్రపు పేడలో కలిపి సోడియం ఫ్లుయోసిలికేట్‌ను ఉపయోగించే పద్ధతిగూడా ఒకటి ఉంది.

ఈ మిడతల పరిస్థితిని సమర్థవంతముగా నిర్వహించటానికని కేంద్రప్రభుత్వము ఇప్పుడు పంజాబు, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలలో షెడ్యూల్ ఎడారి ప్రాంతములో మిడతల సర్వే, నివారణ బాధ్యతను వహిస్తున్నది.

ఈ చర్యల నిర్వహణకుగాను రాజస్థాన్, గుజరాత్‌లలోని ఎడారి ప్రాంతాలలో చాలా కాలేజ్ కేంద్రాలను యేర్పాటు చేశారు. ఈ కేంద్రాలు-ప్రస్తుతము ఇవి 55 ఉన్నాయి—మిడతల దండ్లను గురించిన సమాచారాన్ని సేకరిస్తాయి. మిడతలు గుడ్లుపెట్టటం విషయము తెలుపుతాయి. వాటిని నాశనం చేయటానికి ఆతర్వాత తగు పరికరాలను, క్రిమిహాకులను తీసుకొని సిబ్బంది వెళ్ళుతుంది

మిడత దండ్లను గూర్చిన సమాచారాన్ని వెంటనే తెలపటానికిగాను, ఎక్కడో మారు మూలలో ఉన్న పరిశీలనకేంద్రానుకలుపుతూ 89 వైర్లెస్ కేంద్రాలున్నాయి. నైఋతి దిశలోని భుజ్ నుంచి ఈశాన్యదిశలోనినర్నౌల్ వరకు మొత్తము ఈ ప్రాంతములో ఈవైర్లెస్ కేంద్రాలు ఏర్పాటు చేయబడినాయి. ఈ కేంద్రాలు మిడతల నివారణ వ్యవస్థకు బాగా సహాయకారి కాగలవు.

భారతదేశములో మొట్ట మొదటిసారి 1950లో రాజస్థాన్‌లో మిడతలతో నిండి ఉండే ప్రాంతాలు కొన్నింటిని సర్వే చేయటానికి విమానాన్ని వినియోగించారు ఖిడతలను నివారించటానికి భూమిమీద జరిగే చర్యలకు మద్దతుగా ప్రస్తుతము విమానాలను గూడా ఉపయోగిస్తున్నారు. మిడతల ఉన్నభాగాలలోను మందును చల్లటం గూడా ఇటీవల చేస్తున్నారు. దీనివలన సత్ఫలితాలు సమకూరుతున్నాయి.

అంతర్జాతీయ స్థాయిలో ఆహారం, వ్యవసాయ సంస్థ, మిడతల సమాచారాన్ని తెలపటానికీ, వాటి నివారణ అభివృద్ధి పరచటానికీ ఈమిడతల విషయములోపరిశోధన నిర్వహించటం, వాటిని నాశనము చేయటము మొదలైన పనులకై జాతీయ సిబ్బందికి శిక్షణ ఇవ్వటానికి అనేక పథకాలను ఆరంభించింది. ఈ ఆహార, వ్యవసాయ సంస్థ

గోలకొండ పత్రిక
వ్యాసానుబంధం

ఆదివారము * 7-7-1963 * హైదరాబాదు

బంగారం కంట్రోలు అవసరమా?

మన విదేశ మారకద్రవ్యం వనరులను పదిలపరుచుకోవడమే బంగారం కంట్రోలు ఉత్తర్వు ప్రధాన లక్ష్యం.

పైవేటు వ్యక్తులు దొంగచాటుగా పెద్దమొత్తాలలో బంగారాన్ని నిలవచేయడానికి మన విదేశ మారకం ఆదయాలుఖర్చు కాకుండా నివారించడం ద్వారా ఈ లక్ష్యాన్ని సాధించఉద్దేశించబడింది.

ఒటీవలి సంవత్సరాలలో విదేశాలనుంచి బంగారం దొంగచాటు రవాణా చెప్పుకోదగినంతగా పెరిగింది. ఆ దొంగరవాణా వ్యాపారములో లాభాలుకూడా హెచ్చాయి. రెండవ ప్రపంచయుద్ధం ప్రారంభానికి ఒకసంవత్సరముందు అంటే 1938-39 లో బంగారము గరిష్టధర పది గ్రాములకు దాదాపు 32 రూపాయలు. జనాభా పెరగడంవల్ల ఐతేనేం, ప్రజల జీవనస్థాయి పెరగడంవల్ల అయితేనేం, యుద్ధకాలములోనూ, ఆ తరువాత రాబడులు పెరిగినవారు బంగారం రూపంతో సొమ్ము నిలవచేసుకోవడంవల్ల ఐతేనేం బంగారం ధర క్రమంగా పెరుగుతూ వచ్చింది. 1962 ఆగస్టునెలాఖరుకు బంగారం ధర ఆకాశాన్నంటింది. పది గ్రాములబంగారం ధర 120 రూ. ల 90 న. పైసలయింది. పది గ్రాముల బంగారముప్రమాణ ధర 1949 సెప్టెంబరు 21 వరకూ రూ. 37.22 న. పైసలూ, ఆతరువాత రూ. 53.53 న. పైసలు మాత్రమే. 1962 నవంబరు నెల మధ్య వరకూ అనుమతించబడిన బంగారం వాయిదా వ్యాపార ఫలితంగా కూడా బంగారముధర పెరుగుతూ వచ్చింది.

భారీయెత్తున దొంగరవాణా

బంగారం అంతర్జాతీయ ధరకూ స్వదేశంలో ధరకూ వ్యత్యాసము హెచ్చడంతో, దొంగరవాణా వ్యాపారం మరింత లాభదాయకమయింది. పాలీనా దాదాపు రూ.40 నుంచి 60 కోట్లవరకూ విలువైన బంగారము దేశంలోనికి దొంగచాటుగా రవాణా అవుతోందని అంచనా. వ్యాపారశేషం పరిస్థితి క్లిష్టంగావున్న ఇండియావంటిదేశానికి యిది భరింపరాని భారమే.

బంగారము దొంగరవాణాకు అనేక విధాల పెట్టుబడిసమకూర్చుకోబడుతుంది. బంగారము దొంగచాటున దిగుమతిచేసుకునే భారత వ్యాపారులు తాము ఎగుమతిచేసే యితర సరుకులకు తక్కువ ధరలు వ్రాయించుకోవడం, దిగుమతిచేసే సరుకులకు హెచ్చుధరలు వ్రాయించుకోడం, అనుమతిలేకుండా భారత కరెన్సీని విదేశాలకుపంపి, అక్కడ దానిని విదేశకరెన్సీగా మార్చుకోవడం--యీమొదలైన పద్ధతుల ద్వారా బంగారం దొంగరవాణా వ్యాపారానికి పెట్టుబడి సమకూర్చబడుతోంది.

దొంగరవాణా నివారణచర్యలు

దొంగరవాణాను అరికట్టడానికి అనేక చర్యలు తీసుకోబడ్డాయి. భారత వ్యాపారులు బంగారాన్ని దొంగచాటున రవాణాచేసుకునేందుకుగాను భారతకరెన్సీని పంపడానికి వీలులేకుండా పర్షియన్ సింధుశాఖ ప్రాంతములో చెలామణికి 1959 లో ప్రత్యేక భారతకరెన్సీ నోట్లు ప్రవేశపెట్టబడ్డాయి, ఇది మొదటి చర్య.

భారత వ్యాపారులు తాము ఎగుమతిచేసే సరుకులకు తక్కువ ధర వ్రాయించుకుని, దిగుమతి చేసుకొనే సరుకులకు హెచ్చు ధర వ్రాయించుకొని, విదేశాలలో సొమ్ముదాచి, ఆసొమ్ముతో బంగారాన్నిదొంగతనముగాదిగుమతిచేసుకుంటున్నందున, యీ అవినీతిని నివారించేందుకుగాను, కొత్త కస్టమ్స్ చట్టంక్రింద ఎగుమతయిన లేదా దిగుమతయిన సరుకుల విలువను అధికారులే నిర్ణయించేందుకు అవకాశము కల్పించారు. ఇది రెండవ చర్య.

కస్టమ్స్ చట్టాన్ని అమలుజరిపే ప్రభుత్వ యంత్రాంగాన్ని కూడా కట్టుదిట్టంచేశారు.

అంతేకాదు, భారత కరెన్సీనోట్లు విదేశాలకుపోకుండానూ, భారతదేశానికి జమ కావలసిన విదేశ మారకద్రవ్యం నష్టంకాకుండానూ చూసేందుకుగాను విదేశమారకద్రవ్యము కంట్రోలు నిబంధనలను సవరించారు.

అయితే, యీ చర్యలన్నీ పరిమితంగానే లక్ష్యాన్ని సాధించగలవు. బంగారము దొంగచాటు రవాణాను అరికట్టి, దేశంలోబంగారానికి గిరాకీ తగ్గిస్తే నేతప్ప, లక్ష్యం పూర్తిగా సిద్ధించదు. బంగారము కంట్రోలు నిబంధనలు తోడ్పడతాయి. అందుకనే, ఇంతపరకూ తీసుకోబడిన చర్యలకు తోడు బంగారముకంట్రోలు ఉత్తర్వును కూడా జారీచేశారు.

తొందరపాటు చర్యకాదు

నేటి అత్యవసర పరిస్థితిదృష్ట్యా, విదేశ మారకద్రవ్యము నిలవలను భద్రపరుచుకోవడంచాల ముఖ్యమే అయినా, బంగారు కంట్రోలునియమావళి ఏదో తాత్కాలిక పరిమిత ప్రయోజనాన్ని సాధించడానికి ఉద్దేశించబడినది కాదు. తొందరపాటుగా తీసుకున్నచర్య కూడా కాదు.

హెచ్చు మొత్తాలలో బంగారం దేశంలోకిదొంగతనముగా రవాణా అవుతోందని చాలా కాలంగా తెలిసిన విషయమే. దేశంలో బంగారానికి గిరాకీ తగ్గించకపోయినా, దొంగరవాణాను అరికట్టకపోయినా 1. బంగారం అంతర్జాతీయ ధరకూ, భారత దేశంలో ధరకూ వ్యత్యాసం విపరీతంగా పెంచే అవకాశం వుందనీ, 2. బంగారము దొంగరవాణా వ్యాపారంలో లాభాలు చాలా పెరుగవచ్చుననీ, 3. దొంగరవాణా వ్యాపారం చాలా ఆదాయకమైనందున అది మరింత విస్తృతం కావచ్చుననీ, తత్ఫలితంగా భారత విదేశమారక ద్రవ్యం యింకా హెచ్చుగా నష్టమవ వచ్చుననీ కూడా తెలిసిన విషయమే.

ఈస్థితిని దృష్టిలో వుంచుకునే, బంగార్గారం కంట్రోలు నియమాలను రూపొందించారు. చాలా నెలల పాటు వీటి సాధక బాధకాలను గురించి జాగ్రత్తగా పరిశీలన జరిపారు. ఆతరువాతనే వీటిని ప్రవేశ పెట్టారు.

బంగారం కంట్రోలు నియమావళి (యిక పైన వాటికి చేసే సవరణలూ) ప్రధానంగా బంగారం దొంగరవాణా వ్యాపారం సాగించేవారి ఆటకట్టించడానికే ఉద్దేశించబడినందున ప్రభుత్వం తీసుకునే చర్యలను ముందుగా ప్రకటించక, హఠాత్తుగా ఉత్తర్వులను జారీచేయడం అనివార్యమే అవుతుంది.

బంగారంపట్ల ప్రజల అభిప్రాయాలనూ సాంఘిక అలవాట్లనూ చట్టం సహాయం లేనిదే మార్చడం కష్టం. ప్రచారం ద్వారా ప్రజల అలవాట్ల లో మార్పుతెచ్చి, చట్టాన్ని ప్రవేశ పెట్టవచ్చును. కాని, ప్రజలు తమ పాత భావాలను పోగొట్టుకొని, కొత్త అలవాట్లు చేసుకునేందుకు చాలా కాలం పడుతుంది. ఈలోగా, దేశానికి చాలానష్టం కలుగుతుంది.

అధిక సంఖ్యాకులకు నష్టం లేదు

స్వర్ణకారులను మినహాయిస్తే, యీ ఉత్తర్వువల్ల సంఘంలో ఉన్నతవర్గాల వారికీ, మధ్య తరగతి ప్రజలకూ మాత్రమే కొద్దిగా యిబ్బంది కలుగుతుంది. ఏమంటే, వారు మేలిమి బంగారంలో నగలు చేయించుకోలేరు. నిజానికి, జనాభాలో అధిక సంఖ్యాకులు తమ వైనందిన జీవనంలో బంగారాన్ని చెప్పుకోదగిన పరిమాణంలో ఉపయోగించకూనే ఉపయోగించుకోరు.

ఉన్నత వర్గాలూ-మధ్య తరగతి ప్రజలూ కూడా 14 క్యారట్ల బంగారంతో నగలు చేయించుకునేందుకు సుముఖులయితే, యీ ఉత్తర్వువల్ల నిజమైన యిబ్బందే లేదు. ప్రపంచంలో ఏదేశంలోనూ కూడా మనదేశంలో ఉపయోగించినంతగా, నగా, నట్రా చేయించుకునేందుకు మేలిమి బంగారాన్ని వాడరు. మనదేశంలో సాంఘిక అలవాట్లలోనూ, ఉన్నత వర్గాల, మధ్య తరగతి ప్రజల దృక్పథంలోనూ మార్పుఏనాడో వచ్చివుండవలసివుంది.

14 క్యారెట్ల బంగారం నగలు చవక

ఇప్పుడు ఉత్పత్తి అవుతున్న నగలూ, తదితరవస్తువులతో బంగారం పరిమాణాన్ని తగ్గించకుండా, 14 క్యారెట్ల నియమాన్ని ఎందుకు ప్రవేశపెట్టవలసి వచ్చింది అని ప్రశ్నించవచ్చు. అందుకు కారణాలివి: 1. బంగారం సప్లయి, గిరాకీల సమస్థితిని సాధించడం, 2. బంగారం ధర శాశ్వతంగా తగ్గేటట్లు చూడడమూను.

14 క్యారెట్ల బంగారం లేదా అంతకు తక్కువ వన్నెగల బంగారంలో తయారు చేయబడిన నగలు అన్ని ముఖ్యనగరాలలోని బంగారు దుకాణాలలోనూ విక్రయించబడుతున్నాయి. ఆనగలలోని బంగారానికి చాలామంది బంగారు నగల వ్యాపారులు హామీ కూడా యిస్తున్నారు. "మేలిమి బంగారం" (నిజానికి యీనగలు కూడా 24 క్యారెట్ల బంగారంతో చేసినవి కావు) నగలే కావాలని అనుకోకుండా వున్నా, వేలంవెర్రిలాగ కొత్తనగలు కోసం ఎగబడకుండా వున్నా, 14 క్యారెట్లూ లేదా అంతకు తక్కువ వన్నెగల బంగారంతో చేసిన నగలు సరసమైన ధరలకే లభిస్తాయి.

మంజూరీ ఎక్కువ పుచ్చుకోవడం, 14 క్యారెట్ల బంగారం మిశ్రమం ఖరీదు హెచ్చు పుండడంవల్ల 14 క్యారెట్ల బంగారంతో చేసిన నగలు హెచ్చుధరగా వుంటాయని అనుకోవడం పొరబాటు. మేలిమి బంగారు నగలకన్న, 14 క్యారెట్ల బంగారునగలు చేయడానికి ఎక్కువ ఖర్చేఅయినా, నిర్ణీత మొత్తం బంగారాన్నీ ఉపయోగించి యితర లోహాలతో మిశ్రమం తయారు చేసి ఎన్నోనగలు చేయవచ్చు. 14 క్యారెట్ల బంగారు నగలకు వ్యాపారులు హెచ్చుధర తీసుకుంటున్నారన్న ఫిర్యాదు నిలవదు. ఏమంటే, ఆ నగల కోసం ఒకరితో ఒకరు పోటీగా ఎగబడకుండావుంటే, వాటి ధరలు తగ్గుతాయి.

14 క్యారెట్ల బంగారం లేదా అంతకు తక్కువ వన్నెగల బంగారంతో తయారైన నగలు చాలా ఆకర్షణీయంగా వుంటాయి. వాటిని అనేక నమూనాలలో తయారు చేసుకోవచ్చును. వారివారి అభిరుచులకు అనుగుణ్యంగా ఆ నగలకు రంగులు వేయించుకోవచ్చును. 14 క్యారెట్ల బంగారంతో వస్తువులకు పూత పూయించుకోవచ్చును. వాటికి మేలిమి బంగారం రంగు వచ్చేటట్టు పూతపూయించవచ్చును. పెద్దకష్టం లేకుండా రసాయనిక మార్పులను నివారించవచ్చును.

మంగళ సూత్రాలకూ, పెళ్ళి ఉంగరాలకూ మేలిమి బంగారాన్నే ఉపయోగించాలనీ, తక్కువ స్వచ్ఛతగల బంగారాన్ని ఉపయోగించరాదనీ మత నియమమేమీ లేదు. 14 క్యారెట్ల బంగారంతో మంగళ సూత్రాలూ, పెళ్ళి ఉంగరాలూ అందమైన నమూనాలలో ఆకర్షణీయంగా తయారు చేయబడుతున్నాయి. చాలా మంది వాటిని వాడుతున్నారు కూడాను.

తక్కువ విలువైన లోహాలతో తయారుచేసి బంగారపూత పెట్టిన నగలు బజారులో చాలా సంవత్సరాలుగా విక్రయించబడుతున్నాయి. కలకత్తా, మద్రాసు, మచిలీపట్టణం, అమృత్‌సర్ మొదలైన కేంద్రాలలో యివి చాలా కాలముగాతయారుఅవుతున్నాయి. వెండినగలూ, రోల్డుగోల్డు నగలూ, నకిలీరాళ్ళతో తయారుచేసి గాజు, దంతపు నగలూ కూడా యిదివరకు హెచ్చుకచేయబడ్డాయి. ఇప్పుడుమళ్లీ వాటిని ప్రవేశ పెట్టవచ్చు.

నాగోడు

యోగాలకు ఉబ్బిపోను
భోగాలకు పొంగిపోను
రాగాలకు లొంగిపోను
రోగాలకు కృంగిపోను
ఏల నన్ను వంచింపగ
ఏమేమో కలగందురు?
ఏల వృథా యత్నిందురు.

పొగడి పొగడి పొంగింపగ
ఉత్తుత్తుగ ఉబ్బింపగ
తెగడి తెగడి జంకింపగ
ఊర కూర కుడికింపగ
ఏల నన్ను అదిరింపగ
ఏమేమో యోచింతురు
ఏల వృథా శ్రమియింతురు?

నన్నొంచవు-నన్నుంచవు
మురిపించవు-మురిపించవు
బాధించవు భంజించవు
సాధించవు వేధించవు
ఏల నన్ను బడిపించగ
ఏమేమో వూహింతురు
ఏల వృథా నశియింతురు?

ఆర్తజనుల యడల మోసం
ప్రియమో మీ కవ్రియమో
కపనమల్ల కంఠమెత్తి
గగన మదర గర్జించెద
ఏల నన్ను బెదరింపగ
ఏమే మో వ్యూహింతురు
ఏల వృథా తపియింతురు,

మేక తోళ్ళు పీకివైచి
బెబ్బుల నిరూపించెద
జబ్బు చరచి యెదిరించెద
దేశభక్తో- ద్రోహయుక్తో?
జగతి నెల చాటించెద
ఏల నన్ను లొంగింపగ
ఏమేమో వూహింతురు
ఏల వృథా చెడిపోదురు.

అవకాశపు టుడుపు తొడిగి
బంగారపు గద్దె లెక్కి
సబుపు కొంగ జపము గుటు
రు చేతు రచ్చకీడ్చి
ఉ వేసి కొట్టి చెవుడు
ఏ నన్ను మభ్యపెట్ట
ఏ మేమో సకిలింతురు
ఏల వృథా-ఇగిలింతురు!

—గొట్టిముక్కుల కృష్ణమూర్తి

జోగిపేట విద్యార్థుల సమ్మె

పరీక్షలలో తప్పినవారిని కృతార్థులను చేయాలన్న డిమాండ్‌పై

జోగిపేట, జులై 6.

గతములో జరిగిన మెదక్ జిల్లా కామన్ పరీక్షలలో మార్కులు రాక యిక్కడ చాలామంది విద్యార్థులు ఉత్తీర్ణులుకాలేదని, వారందరిని ఏదో విధంగా పరీక్షలలో కృతార్థులయినట్లు గుర్తించి పైతరగతులకు పంపాలని స్థానిక విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. ఈసందర్భంలో సమ్మెనోటీసు యిస్తుండానే యిక్కడి హైస్కూలు విద్యార్థులు గత జూలై 28నుంచి తరగతులకు గైర్‌హాజరవుతున్నట్లు చెప్పబడుచున్నది. ఈ పరిస్థితి దృష్ట్యా స్కూలుఉపాధ్యాయులు తమ భద్రత గురించి భీతిచెందుతున్నట్లు భావించబడుచున్నన.

అక్షరణాల రూపంలోలేని బంగారం తమవద్ద ఎంతవుందో తెలియజేయాలని ప్రభుత్వం కోరింది. దేశములో యిట్టి బంగారం ఎంతవుందో తెలుసుకునేందుకూ, దొంగచాటుగా రవాణాఅయ్యే బంగారం ఆచూకీ తీసేందుకూ యీ నిబంధనవీలుకలిగిస్తుంది.

దాదాపు 13 వేల మంది వ్యక్తులు తమవద్ద అక్షరణాల రూపంలో లేని బంగారం ఎంతవుందో తెలియజేశారు. ఇలా తెలియ చేయబడిన బంగారం మొత్తం అనుకున్నప్రమాణం కంటే చాలా తక్కువగా వుంది. అయితే, ఎంతవరకూ యింకా దాచబడివుందో దేశంలోబంగారం నిలవలను గురించిన పూర్వపు అంచనాలు ఎంతవరకునిజమో చెప్పడం కష్టం. ఎవరిదగ్గరైనా అక్షరణాల రూపంలో లేని బంగారం వుంటే, యింతవరకూ ప్రకటించకపోయినా, యిప్పుడైనా అది ఎంత మొత్తంవుందో ప్రభుత్వానికితెలియజేయడం వారికేమంచిది.

స్కెచ్:

ఇదా జీవితం....?

నేను శకుంతలని ప్రేమించలేదు!-

ఆ మాటకొస్తే నేను ఎవ్వర్నీ ప్రేమించలేదు.

కారణం ఏమిటంటారేమో-ప్రేమించడం అనే రాజకీయం నాకు తెలీక-ముక్కుసూటిగా అడిగితే చాతకాక!-నిలదీస్తే అర్థతలేక-

శకుంతల ఎవరో మొన్నమొన్నటిదాకా నాకు తెలీనే తెలీదు నిజానికి!

మా లోకేశం రూంలో ఎప్పుడూ శకుంతలని గురించి ఒకటే సొద పెట్టడంలో ఆ అమ్మాయి పేరు ఈ మధ్య నాకు పరిచయమవక తప్పిందికాదు.

అమ్మాయిల్ని గురించి ఆలోచించడానికీ, ప్రేమించడానికీ అర్థత మాటెట్లున్నా తీరికవుండాలి-నాకదీ లేదు.

లోకేశానికి కావల్సిన తవుందీ వేన కాల-తిన్నంత తినగా ఒహరికి పెట్టొచ్చు.

చదివి పాస్ కావాలన్న బలవంతం ఏమీలేదు!-

నెలకొకటో రెండో శతమానాలొస్తాయ్-

ట్విడ్‌పాంటూ-పెరిలిన్ బుష్ షర్టూ-లాంప్రెట్టా-చెరగని క్రాఫూ-మాయని టాయ్‌లెటూ-కొన్ని సెంట్ల గుమాయింపూ-గోల్డుస్లెక్ వీటన్నిటితో లోకేశం నలకూబరుడు కాకపోయినా అతని పిరాట్లో-పెత్తల్లో కొడుకు మస్తుగాతిని, మత్తుగాపస్తాడు కాలేజీకి!-

ఇంటియావ లేదేమాత్రం-

అందుకే అతగాడికి ప్రేమించే అవకాశం-తీరికా దొరికాయి.

"కాలేజీ లైఫ్" అనే పారిభాషిక పదం సార్థకం ఇట్లాంటివాళ్ళకే!

లోకేశం అప్పుడో రోమియో-

లెటేషియాతో సినిమాకు పోవడం-గ్లోరీతో షికార్లు చేయడం పాంబీచ్‌లో రజియాతో చిట్లాడడం-సరోజతో పిక్నిక్-ఆహే,షా, దుర్గలకు వైనా రెస్టారెంటు విందులూ....ఇలా చెప్పుకుపోతోంటే ఎన్నని....

పరీక్షలంటే భయంలేదు-దిగులు లేదు-ధ్యాసా-ఆసక్తిలేవు-

తొమ్మిదింటికి అన్నంతినొచ్చి నిద్రపోవడం-ఫ్రెండు కాగానేలేచి, బన్-టీ-గోల్డుస్లెక్-రూంలో తిరిగి నిద్దర.

ఈ మధ్య లోకేశం నిస్సందేహంగా మారాడు.

ఇద్దరమూ రూం మేట్సుమే!.....రెండు సంవత్సరాల్నుంచీ నేను మార్చలేకపోయింది నిజమే!

అలాంటిది నిన్నగాక మొన్నవచ్చిన శకుంతల!....నిజమే!....ముందొచ్చిన చెవులకంటే వెనకొచ్చిన కొమ్ములు వాడి!

జీవితంలో దీన్నీ లెక్కచెయ్యనిదేనికీ వెరవని లోకేశం-శకుంతల ఏమన్నా అనుకుంటుందని అల్లరిచిల్లర తిరుగుడూ-ఆకతాయి వ్యవహారమూ మానేశాడు.

శకుంతలలోవున్న ప్రత్యేకత ఏమిటో ఆలోచించలేదు నేను. ఆలోచించినా బహుశా నాకు అందదు-దొరకదు.

లోకేశం మాత్రం మారాడు.

ఒకనాటి రోమియో లోకేశం--ఈనాడు మజ్నూ!....

శకుంతల కన్నెత్తితే తృప్తి-చూస్తే ఆనందం-పన్నెత్తితే పలకరిస్తే దివ్యానుభవం!

నల్లని సుకోచనాల్లోంచి తెల్లని ఆలోచనలు-ఊహల వ్యూహాలూ-కలలూ కలవరింపులూ....ఇలా.....

పరీక్షలు కాగానే ఇటికి వెళ్ళిదిశకు తల.

ట్రెయిన్ ఎక్కేదాకా వెంటనే వున్నాడు లోకేశం.

"వెళ్ళొస్తాన డిటాటా-"అని బండి బయల్దేరబోయేముందు పల్లర్దాల్లోంచి అన్నదట శకుంతల, మూడు రోజులు నిద్రానిప్పులూ లేవు!....

మర్నాడు వసంత కనబడి "శకుంతలకి పెళ్ళి సంబంధాలు చూస్తున్నారట" అన్నది.

ఆశలేదు--ఆడలేదు--అమ్మలేదు-ఆప్యాయతలేదు!!....

బ్రతుకులేదు-చేవుదులేదు-విశ్వాసం లేదు-ఏమీలేదు

ఎదురు మమత? ఎక్కడిదీ కాంక్ష-ఏమిటీ అనుబంధాలు?-ఎవరు దేవుడు? ఇవీ మిగిలిన ప్రశ్నలు-జవాబు దొరకని పిచ్చిప్రశ్నలు-జవాబులేని గడుసు ప్రశ్నలు ఇవే ఆలోచనల్తో కుములుతున్నా-కృశిస్తున్నా-బయటికిమాత్రం నిబ్బరంగా జీవితాన్ని గడుపుతున్నట్లు కన్పించాలి-ఇది నాగరికత-నిబ్బరాన్ని నటిస్తున్నా అగ్నిపర్వతాలతో దేవతల్నీ వాళ్ల గుణాన్నీ ఒక వైపు త్రాసులోవేసి మరోవైపు అమ్మనీ ఆమెమంచితనాన్నీ పెడ్తే వాళ్లుగాలిలోకి తేలిపోతారు.

విద్యుద్దీపంలాంటి ఆమె సహృదయం ముందు వీళ్ళంతా కాకైపోతారు.

మనిషి జీవితంలో భక్తికలిగి ఉండాల్సిన మొదటి వ్యక్తి తల్లి-దేవుడు కాదు!....ఇప్పుడు ఆమేలేనప్పుడు....?

పాత దినపత్రికలో చిరుపేసిన కాయితం-జీవితంఅంటే-

తమ్ముడి పరీక్ష పోయిందనో ఉత్తరం వచ్చింది. ఉత్తరం చదువుతోంటే వాడుపడే బాధ ఊహాలొచ్చి గుండె తరుక్కుపోయింది-

వాడికేదన్నో ఆశలూ-కలలూ-తాపత్రయాలు-నిరాశా బాధా.....

తమ్ముడు తెలివిగలవాడు-శ్రద్ధ చేశాడు-చదివాడు-గట్టి నమ్మకం ఇది!

ఏడాది శ్రమకు మిగిలిన ఫలితం శూన్యం-తగిలిన ఘాతం!

పిడుగు పడ్డట్టనిపించింది-పైకి తప్పదు నిబ్బరం-గాంభీర్యం-!

